بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih V 21.7.2017 (TELUGU)**

## వార్షిక సభ (జల్స సాలానా) ఇంగ్లాండ్ సమీపించుచున్న తరుణంలో
## జల్స సేవకులు, గౌ॥ అతిథులకు అమూల్యమైన సూచనలు

*హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 21.7.2017 తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్, మార్డన్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించిరి.

వార్షిక సభ (జల్స సాలానా) ఇంగ్లాండ్ వచ్చే శుక్రవారము నుండి ప్రారంభమగును. ఇన్ షా అల్లాహ్. అల్లాహ్ తఆలా కృపానుసారము సభలో పాల్గొనుటకు ఇతర దేశముల నుండి అతిథులు రావడం మొదలైనది. సభ రోజులు సమీపించుచున్న కొద్ది సమీప, దూర దేశముల నుండి అథితుల ఆగమనం పెరుగును. ఇదే విధముగా ఇంగ్లాండ్‌లోని ఇతర నగరముల నుండి కూడ అథితుల రాక మొదలైనది. సభ అథితులలో అహ్మదీయులతో పాటు సభ శుభముల నుండి ప్రయోజనము పొందుటకు ఇతర అథితులు కూడ వచ్చెదరు. ఇతర దేశముల నుండి కొందరు ముస్లిమేతరులు, అహ్మదియేతరులు కూడ వచ్చెదరు. వీరిలో ప్రభుత్వ ప్రతినిధులు లేదా ప్రభుత్వ అధికారులు లేదా ప్రాబల్యము గల విద్యావంతులు కూడ పాల్గొంటారు. ప్రెస్, మీడియాకు చెందిన వ్యక్తుల సంఖ్య కూడ ఇప్పుడు పెరుగుచున్నది. వచ్చే వీరందరు మన ప్రతి విషయమును ఎంతో క్షుణ్ణంగా పరిశీలిస్తారు, దాదాపు ప్రభావితమైతారు. పూర్తిగా ఉచిత సేవ అయిన మన వ్యవస్థను ప్రత్యేకంగా చూస్తారు. తద్వారా ప్రచారమునకు మరిన్ని మార్గములు తెరుచుకొనును. మరింత పరిచయము పెరుగును. అహ్మదియ్యత్ గురించి మరింత సమాచారము తెలుసుకొనుటకు ప్రయత్నించెదరు. కనుక ఈ రోజులలో సేవలందించు వాలంటీర్లు, స్త్రీ, పురుషులు, బాల బాలికలు ఒక మౌన ప్రచారము చేయుచుందురు. ప్రెస్ ద్వారా కూడ అహ్మదియ్య జమాఅత్ పరిచయము ప్రపంచ నలు మూలలకు విస్తృతంగా వ్యాపించును. సాధారణ రోజులలో కూడ, కొన్ని సంఘటనల వలన ప్రెస్ శ్రద్ధ జమాఅత్ వైపు మల్లుచున్నది. ఉదా॥ ఇక్కడ యూరప్‌లో కొన్ని ఉగ్రవాద సంఘటనల తరువాత స్త్రీ, పురుషులతో కూడిన జమాఅత్ సభ్యులు ఇస్లాం నిజమైన సందేశమును ప్రపంచానికి అందించుటకు ప్రయత్నించిరి. ఈ సంఘటనల తరువాత మన ప్రెస్ విభాగము కూడ గొప్ప పాత్ర పోషించెను. ఇస్లాం శాంతియుత బోధన పేరున ప్రపంచ మీడియా జమాఅత్‌ను ప్రపంచములో విస్తృత రూపంలో పరిచయం చేసెను. ఈ సంఘటనలు పెరుగుచున్న కొద్ది జమాఅత్ పరిచయం కూడ మరింత పెరుగుచున్నది. సభ రోజులలో కూడ దీని వలన అల్లాహ్ తఆలా ఇస్లాంను పరిచయము చేయుటకు విశాల వసతులు కల్పించుచున్నాడు. సభ ప్రసారములు, ఉపన్యాసముల ద్వారా అహ్మదీ ఆధ్యాత్మికలో ప్రగతి చెందుటకు ప్రయత్నించగా జమాఅతేతర అథితులు, ప్రెస్, విద్యా, విశ్వాస పరంగా మన బోధనను వినుటకు సభా వాతావరణములో, అహ్మదీ స్త్రీ, పురుషుల ఉచిత సేవ, ఆథిత్య స్ఫూర్తితో వారు పని చేయుచున్నది చూచి ఇస్లాం అందమైన బోధనను ఆచరణ రీతిలో తిలకించెదరు. కాని నేను చెప్పినట్లు ప్రచారమునకు ఇది చాలా పెద్ద సాధనము. ఉచిత సేవకుల పెద్ద పాత్ర గలదు. సేవకులు ఎక్కడ, ఏ స్థితిలో పని చేసినా వారికి ఒక ప్రత్యేక ప్రాముఖ్యత గలదు. ఈ ప్రాముఖ్యతను క్రింది స్థాయి సేవకుని నుండి పై స్థాయి అధికారి వరకు అందరు

గుర్తుంచుకోవలెను. ఒక సహాయ సేవకుడు అనగా మంచి నీళ్లు అందించే బాలుడైనను అతని వ్యవహారము, ఒక స్ఫూర్తితో నిస్వార్థముగా పని చేయుట అతనికి అల్లాహ్ తఆలా ప్రీతిని పొందువానిగా చేయడంతో పాటు ఇతరులను కూడ అతడు ప్రభావితం చేయును. సభలో పాల్గొను అథితులు కూడ దీనిని వ్యక్తపరుస్తారు. సహాయకులతో పాటు అధికారులు కూడ తమ సిబ్బంది, సహాయకులను సేవ చేయువారిగా భావించకుండా తాము స్వయముగా వినమ్రతతో ఒక సహాయకుడు, సాధారణ కార్యకర్త వలె పని చేయుటకు ప్రయత్నించవలెను. తమ సిబ్బందితో పాటు ఇతర వ్యక్తులు, అథితులతో కూడ మృదువుగా, సహకరించు రీతిలో వ్యవహరించవలెను. ముఖముపై నిరాడంబరత, చిరునవ్వు చిహ్నములు కనిపించవలెను. మాటలో మృదుత్వము, గొప్ప ప్రవర్తనల వ్యక్తీకరణ ప్రామాణికము ఏర్పడవలెను. ఆథిత్యము ఎంతో ముఖ్యమైన విభాగమని సదా గర్తుంచుకోవలెను. ఆథిత్యము అనగా భోజనము వడ్డించడం, మంచి నీళ్లు అందించడం లేదా ఎక్కువ చేసినచో బస చేయుటకు ఏర్పాట్లు చేయడమే కాక జల్సా సాలానాలోని ప్రతి విభాగము కూడ ఆథిత్యమే. దానికి ఏ పేరైనా పెట్టుకోవచ్చును. జల్సకు వచ్చిన ప్రతి వ్యక్తి అథితుడే. అతని అవసరాలను పూర్తి చేయుట, తమకు అందుబాటులో యున్న వసుతులు అందించుట జల్సలో సేవకు నియమితుడైన ప్రతి వ్యక్తి కర్తవ్యము. ఒక చోట హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం దీని గురించి తమ భావాలను వ్యక్తపరచారు. అవి మన కార్యాచరణకు ప్రధాన సూత్రములు. ఒక సందర్భమున వారిట్లనిరి. ఏ అథితికి ఇబ్బంది కలుగకూడదని నాకు సదా ఆలోచన కలుగును. సాధ్యమైనంత వరకు అథితులకు విశ్రాంతి కలిగించాలని ఎల్లప్పుడు నేను ఉపదేశించుచుందును. అథితుని హృదయము అందము వలె నాజుగ్గా యుండును. ఏ మాత్రం బాధ కలిగినా పగిలిపోవును.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఈ విషయమును మనము సదా గుర్తుంచుకోవలెను. మనకు ఇబ్బంది కలిగినను అథికి విశ్రాంతి, సౌకర్యము కలిగించుటకు ప్రయత్నించవలెను. అధికారులలో మృదుత్వము యున్నచో, వారి ప్రవర్తనలు మంచిగా యున్నచో, వారిలో ఓర్పు యున్నచో, ఎవరైనా కోపగించుకొన్నను వినుటకు వారిలో సామర్థ్యము అధికముగా యున్నచో వారి ఉపాధికారులు, సహాయకులు కూడ ఇటువంటి ప్రవర్తనలు అథితుల పట్ల చూపింతురు. ఆథిత్య గొప్ప ఆదర్శము స్థాపింతురు. కాని అధికారులలో కఠిన మాటల వలన ముఖముపై కోపము ఏర్పడినచో, విషయమును శ్రద్ధగా వినినిచో, సహించే అలవాటు లేకున్నచో వారి ఉపాధికారులు, సహాయకులు కూడ ఇటవంటి ప్రవర్తనలే చూపింతురు. కనుక ఆథిత్య ప్రామాణికమును స్థాపించుటకు ప్రతి విభాగపు అధికారులు తమ స్థితిని పరిశీలించుచుండవలెను. నిరాడంబరత, వినమ్రతను ఉన్నత స్థాయికి చేర్చుటకు ప్రయత్నించవలెను.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. సామూహిక విడిది, టెంట్లలో స్త్రీలకు, పిల్లలకు పరుపుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపవలెనని బస చేయుటకు ఏర్పాట్లు చేయువారు గుర్తుంచుకోవలెను. వాస్తవానికి ఇప్పుడు వేసవి రోజులు నడుచుచున్నవి. కానిరాత్రి పూట వాతావరణము అకస్మాత్తుగా చల్లబడిపోవును. జల్సా నిర్వహించబడే హదీఖతుల్ మహ్దీ ప్రాంతములో లండన్ కంటే 4,5 డిగ్రీల టెంపరేచర్ తక్కువగా యుండును. కనుక తాము నిద్రించుటకు ఏర్పాట్లు చేసుకునేవారు రాత్రి కొరకు పరుపులు మొదలగు మంచి ఏర్పాట్లు చేసుకొని రావలెను. పిల్లలు గల వారు చలి వలన ఇబ్బందికి గురవుతారని గత అనుభవము చెప్పుచున్నది. ఇలాగే భోజనము వడ్డించేవారు నేరుగా అథితులతో సంబంధము కలిగి యుందురు. భోజనము తినిపించేటప్పుడు, ప్లేటులో వడ్డించేటప్పుడు అథితి ఇష్టమును కూడ దృష్టియందుంచుకోవలెనని నేను ఎల్లప్పుడు గుర్తు చేస్తుంటాను. ఇందుకు చాలా సమయము వెచ్చించవలసి వచ్చును,

కష్టము కూడ అగును కాని సాధ్యమైనంత వరకు ప్రయత్నించవలెను. విధిలేని స్థితి యున్నచో చిరునవ్వుతో సమాధానమివ్వవలెను.

ఇదే విధముగా ట్రాన్స్‌పోర్ట్ వ్యవస్థ కూడ ఎంతో ముఖ్యమైన వ్యవస్థ. ఈ సారి పార్కింగ్ చాలా దూరము యున్నందున వ్యక్తులు నిర్ణీత సమయములో జల్సకు చేరుకొనుటకు చాలా వరకు షటల్ బస్సుల ఏర్పాటు చేయనైనది. కార్లలో వచ్చే అథితులకు పార్కింగ్ దూరము యుండవచ్చును. కనుక ముందుగానే ప్రయాణము మొదలు పెట్టవలెను. ఇలాగే ఇతర విభాగములు కూడ గలవు. అథితులకు అధికాధికముగా సేవలందించు ఉద్దేశముతో ప్రతి ఒక్కరు తమ పని పద్ధతి, తమ సేవకులను తీర్చిదిద్దవలెను. నేటి ప్రపంచ స్థితిగతులను దృష్టిలో యుంచుకొని ప్రజా సేవ, సెక్యూరిటి సిబ్బంది కూడ గతము కంటే ఎక్కువ జాగరూకులై పని చేయవలెను. అథితుల గౌరవ మర్యాదలు, మనోభావాలను గమనించుచు ఈ పనులన్ని చేయవలెను. గుర్తింపు కార్డుల పరిశీలన, చెకింగ్, స్కానింగ్ మొ॥ విషయములో మొదటి రోజు నుండి చివరి రోజు వరకు పూర్తి శ్రద్ధ చూపవలెను. ఒక వ్యక్తి బయటికి వెళ్లి తిరిగి వచ్చిన ప్రతి సారి అతన్ని చెక్ చేయవలెను. అనుమానితులను గమనించుచున్నట్లు లేదా వారితో అమర్యాదగా ప్రవర్తించినట్లు తెలియకూడదు. జల్స సాలానాలో పాల్గొను ప్రతి వ్యక్తి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అథితే. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అథితి అయినందున ప్రతి అథితి ప్రత్యేక అథితే. అతనికి అథితిమర్యాదలు అందించుటకు పూర్తిగా ప్రయత్నించవలెను. తమ విభాగములో గల లోపాలను గమనించుటకు కొందరికి బాధ్యతలు అప్పగించవలెను. వారు తమ విభాగ లోపములను పరిశీలించి సాయంత్రం తమ అధికారికి నివేదిక సమర్పించవలెను. తద్వారా జల్స మధ్యలో కూడ, వచ్చే సంవత్సరం కూడ జల్సలో మెరుగుతనం ఏర్పడుటకు సహకారము అభించును. ఇటువైపు సూచించుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక సందర్భమున ఇట్లనిరి. సత్రములోని నిర్వహకుడు అథితుల అవసరాలను పరిశీలించవలెను. అతడు ఒక్కడైనందున అతనికి అన్ని విషయములు గుర్తుండవు. కొన్ని విషయములు గుర్తుకురావు. కనుక మరొక వ్యక్తి గుర్తు చేయించవలెను. గుర్తు చేయించుటకు మరొకరిని అధికారి నియమించుట గుర్తు చేయుటకు ఉత్తమ పద్ధతి. ఎక్కడెక్కడ లోపాలు యున్నవో అతడు పరిశీలించును. ధనికులు, పేదలకు సమానంగా ఆథిత్యము అందించవలెను. మరొక సందర్భమున ఇట్లనిరి. క్రొత్త వ్యక్తులు అనగా అన్ని విషయములు తెలియని అథితులు యుందురు. ఇక్కడ కూడ క్రొత్త అథితులు ఇతర దేశముల నుండి వెచ్చదరు. వారి ప్రతి అవసరాన్ని తీర్చుట మన హక్కు అని వారనిరి. కొన్ని సార్లు కొందరికి మరుగుదొడ్లు ఎక్కడున్నాయో తెలియదు. వారికి తీవ్ర ఇబ్బంది కలుగును. కనుక అథితుల అవసరాలను తీర్చుట చాలా ముఖ్యమైన విషయము. ఇటువంటి పనులను నియమించబడినవారు లేదా ఉపాధికారులుగా నియమించబడిన వారు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సేవంలందించుట వారి కర్తవ్యము. ఎందుకనగా వందలాది మంది వేలాది కిలో మీటర్ల ప్రయాణము చేసి నిజమును పరిశోధించుటకు సత్యము, మంచి అలవాట్లతో వస్తారు.

మరో సందర్భమున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి. నా సూత్రముల అనుసారము వచ్చిన అథితి దూషించినను సహించవలెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అథితుల గురించి ప్రస్తావించేవారు ఒక సారి ఇట్లు వ్రాసిరి. ఆథిత్యము గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలా కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వలె జాగ్రత్తలు పాటించేవారు. వారి సహవాసములో అధికముగా సమయము గడిపిన వారికి తెలుసు. అథితి జమాఅత్‌లో చేరినను చేరకపోయినను అతనికి ఏమాత్రం బాధ

కలిగినా వారు వ్యాకులతకు గురయ్యేవారు. వినమ్రుల కొరకు వారి హృదయములో మరింత ఉద్రేకము, అనురాగము ఉండెను. కనుక ఈ ఉద్రేకము, అనరాగమును మనము జల్సాలో వచ్చే అథితుల కొరకు అధికాధికముగా చూపించవలెను. అథితి ప్రాముఖ్యత, గౌరవము గురించి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశమిట్లు గలదు. వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. అల్లాహ్, ప్రళయ దినమును విశ్వసించుటకు మూడు విషయములు అనివార్యము. మంచి విషయము మాట్లాడుము లేదా మౌనము పాటించుము. తమ పొరుగింటివారిని గౌరవించుము. మూడవదేమనగా తమ అథితిని గౌరవించుము. అథితి మర్యాద కూడ అల్లాహ్, ప్రళయ దినమును విశ్వసించుట నిబంధనలలో ఒకటి. వాటితో పాటు ఇంకా అనేక నిబంధనలు గలవు. ఒక విశ్వాసి విశ్వాస ఉన్నత ప్రామాణికము కొరకు ఆథిత్యము కూడ ఒక నిబంధన అని మనము అనవచ్చును.

ఆథిత్యము గురించి నేను మరో చెప్పదలచిన విషయమమేనగా అథితుల ధార్మిక స్థితి మెరుగుపడడానికి, ఆరోగ్యము గురించి కూడ ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దృష్టిసారించేవారు. ఒక హదీసు కథనములో ఇట్లు గలదు. వచ్చిన అథితులకు వారు భోజనము వడ్డించిన తరువాత అథితుల అభీష్టము మేరకు మస్జిదులో నిద్రించుటకు పంపిరి. అనంతరం ఉదయం ఫజర్ నమాజు కొరకు అందరిని నిద్రలేపిరి. కనుక అథితులకు నమాజ్ వైపు సూచించాలని, ఫజర్, తహజ్జుద్ కొరకు మృదుత్వము, ఆప్యాయతతో నిద్ర లేపాలనే ఉద్దేశముతోనే జల్సాలో సంస్కరణ విభాగము కూడ ఏర్పాటు చేయబడెను. అథితులనుద్దేశించి ఈ కొన్ని విషయములను నేను ప్రస్తావించితిని. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం అథితులకు ఉత్తమోత్తమ రీతిలో సేవలందించుటకు సేవకులందరిని అల్లాహ్ తఆలా అనుగ్రహించుగాక!

ఖుత్బా జుమా చివరలో హుజూరె అన్వర్ మృతి చెందిన ఇద్దరు వ్యక్తుల పరోక్ష అంత్యక్రియ ప్రార్థన చదివింతునని ప్రకటించిరి. మొదటి వ్యక్తి గౌ॥ సయ్యద్ ముహమ్మద్ అహ్మద్ గారు తండ్రి హజ్రత్ డా॥ మీర్ ముహమ్మద్ ఇస్మాయీల్ రజియల్లాహు అన్హు 13 జూలై తేదీన సుమారు 92 సం॥ల వయసులో లాహోర్‌లో పరమపదించారు. اناللہ وانا الیہ راجعون۔ మరొకరు గౌ॥ మహ్మూదహ్ బేగం భర్త చౌధ్రి ముహమ్మద్ సాదిఖ్ భట్టి గారు. వీరు గౌ॥ అస్ఘర్ అలి భట్టి నైజేరియా ముబల్లిఘ్ సిల్సిలహ్ గారి తల్లి. 16 జూలై తేదీన 73 సం॥ల వయసులో పరమపదించారు. اناللہ وانا الیہ راجعون۔

☆☆☆

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Hafiz Syed Rasool Niyaz, Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

To,

..............................................................................

..............................................................................

..............................................................................